**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ**
**తేదీ : జూన్ 28, 2016**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.
విజయవాడ.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : సదావర్తి సత్రం భూముల అమ్మకాల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరుతూ...**

సదావర్తి సత్రానికి చెందిన తమిళనాడులో వున్న సుమారు వెయ్యికోట్లు విలువచేసే 83 ఎకరాలను కేవలం రూ.22.44 కోట్లకే విక్రయించినట్లు వచ్చిన వార్తలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. విలువైన ఆస్తులను కొందరు వ్యక్తులు కారుచౌకగా కొల్లగొట్టారని ప్రజలు భావిస్తున్నారు. మరోవైపున జరిగిన విక్రయాలను కొందరు మంత్రులు, ఉన్నతాధికారులు సమర్ధిస్తున్న తీరు చూస్తే భూములు తక్కువ ధరకే అమ్మడంలో అనేక మంది పెద్దల హస్తం ఉన్నట్లు అనుమానించడానికి ఆస్కారం ఏర్పడుతుంది. సాక్షాత్తూ ప్రభుత్వం నియమించిన కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కుటుంబసభ్యులు కూడా ప్రత్యక్ష లబ్ధిదారుగా ఉండడం దీనికి ఉదాహరణ.

దేవాలయాలు, ఆశ్రమాలకు సంబంధించిన భూములను శాశ్వతంగా విక్రయించరాదని రాష్ట్ర ప్రభుత్వం 2015 నవంబరు 9న విడుదల చేసిన జీవోనెం.425 స్పష్టం చేస్తుంది. కానీ ప్రభుత్వమే ఆ జీవోకు వ్యతిరేకంగా 2016 మార్చి 28న భూములను వేలం నిర్వహించడం నిబంధనల ఉల్లంఘనే అవుతుంది. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ అమ్మకాన్ని రద్దు చేయాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అదే 425 జీవోను సాకుగా చూపి అనేక మంది దళిత, ముస్లిం రైతులను దేవాలయ భూములనుండి తొలగించడానికి దేవాదాయ శాఖ అధికారులు గ్రామాల్లో హడావిడి చేస్తున్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. క్రిస్టియన్ మతం అనుసరించడం లేదని చర్చి నుండి సర్టిఫికెట్లు తెమ్మని పేద, దళిత సాగుదార్లను ఒత్తిడి చేస్తున్నారు. సంపన్నులకు ఒక న్యాయం, పేద సాగుదార్లకు మరో న్యాయం అందించే రీతిన ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని భావించవలసి వస్తుంది.

వందల కోట్ల విలువైన సత్రం ఆస్తులను ఇంత హడావిడిగా నిబంధనలకు విరుద్ధంగా తక్కువ ధరకు విక్రయించడంపై ప్రజలకు వస్తున్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి